# న్యాయం

## పొట్లపల్లి రామారావు

పొట్లపల్లి రామారావు 1917లో వరంగల్లు జిల్లా తాటికాయలు గ్రామంలో జన్మించారు. తొలి తరం తెలంగాణా కవులలో, కథకులలో పొట్లపల్లి ప్రముఖులు. వారి "చుక్కలు" కవితా సంపుటి బహుళ ప్రాచుర్యం పొందింది. ఇంకా అక్షరదీప్తి, ఆత్మవేదన వీరి కవితా సంకలనాలు. 1954లో పొట్లపల్లి రామారావు కథల సంపుటి 'జైలు' వెలువడింది. అట్టడుగు వర్గాలు ఆయన కథా వస్తువులు. అథఃపతితుల పక్షాన నిలిచిన నిబద్ధత గల రచయిత. ఎందరో యువకులను ప్రోత్సహించారు. నూతన సహస్రాబ్దిలో (2001) పొట్లపల్లి కాలధర్మం చెందారు.

---

మాదిగవాళ్ళు వెట్టి చేయటానికే పుట్టినట్లు, వాళ్ళ పిల్లాదిమేక వెట్టిలోనే జీవిస్తున్నట్టు తెల్లవారక ముందే వెట్టివాణ్ని కూతలు వేయడం ఆరంభించాడు జవాను.

నీటి నియమాలు పాటించే ఉద్యోగులు తమ విధులు (వెట్టి చేయించుకుని ప్రతిఫలమివ్వడం) మరచిపోయినా వెట్టి మాదిగ తన వంతు మరచిపోలేదు. భుక్తికోసం ఏ చెట్టుకో, గుట్టకో పోవలసినవాడు ఎట్లాగు తప్పదు. అనేక తరాల నుండి తనలో యింకిపోయిన ఓర్పుతో మెల్లగా చావిడి ముందుకొచ్చాడు.

'ఏమిరా పెళ్ళాము పక్కలో పడుకున్నావు?'

'అంత సుఖమా దొర? అది ఎప్పుడో పోయింది.'

'ఏమీ! నీవు కూడా పోకపోయినావు. సర్కారి పని ఆగుతుందా?'

'పోయేనాడు ఎట్లాగు తప్పదుకాని, ఉండే వరకు చేయక తప్పుతుందా దొర!'

'అన్నీ సరేకాని, యివ్వాళ దొర పైనుండి దిగుతాడు. యింకా నీళ్ళు నిప్పులు ఏమిలేవు. కరణం ఎక్కడ పడుకున్నాడు?'

'పిలుచుకొస్తా దొర' అంటూ మాదిగ వెళ్ళిపోయినాడు. జవాను చావడిలో కూర్చుని సన్నగా బీడీ పొగ వదులుతూ కరణంపైన రాబోయే అధికారిని గూర్చిన భయం ఎట్లా నెలకొల్పాలో, అతనికెట్లా హడలు పుట్టేట్లు చేయాలో ఆలోచిస్తూ, తనలో లేని కోపాన్ని, అధికారాన్ని త్రవ్వి తెచ్చుకోవడంలో మునిగిపోయినాడు. ఇంతలో కరణం వచ్చి-

'నిద్ర కూడా పోయినట్టు వుందే' అన్నాడు. జవాను ఉలికిపడి లేచి కరణం ముఖం వైపు తీవ్రంగా చూచాడు.

'నిద్ర యింకా వుంటే యిక్కడే పడుకోండి.'

'ఏమిటి గొడవ? ఏదో వురి మళ్ళీ.'

'వురి ఎందుకు మీకు?'

### ఆణిముత్యాలు

"నాకు కాకపోయినా ఎవడి మెడకైనా సరే... యింతకు ఏమిటి?"

"అట్లా దారికి రండి, నిద్ర యింకా వున్నట్టుంది, కళ్ళు నలుచుకో. తహశీలుదారు గారు వస్తాడు. ఈ రోజు మీ దప్తరం తనిఖీ. యింకా నిద్రపోతారా? కోమటిని పిలిపించు."

కరణం తల ఎత్తకముందే మాదిగ, కోమటి కోసరం వురికాడు.

కరణం తల వంచుకొని చీటీ రాయడం ఆరంభించాడు.

"ఏమి రాస్తున్నావు?"

"ఎప్పుడూ రాసేవే, కొత్తా ఇవ్వాళ?"

"నీవు కొత్త మనిషిలాగానే కనపడుతున్నావు. గుర్రం కూడా వుంది వెంబడి."

"నాదేమి పోతుంది రాయటానికి?" అంటూ శనగలు, బియ్యం, గోధుమలు, నెయ్యి, మసాలా, ఉప్పు అంటూ చీటీ ముగించి అప్పుడే వచ్చిన కోమటి చేతికందిచ్చాడు కరణం.

కోమటి బాగా చూచుకొని–

'ఏమి చేయమంటారు నన్ను?' అన్నాడు.

'నన్ను ఏమంటావు, ఆయనను అడుగు' అన్నాడు కరణం.

'ప్రతివాడూ ఉత్తగా తినడమేనాయె. ఏమివ్వ కుండానే సామాను దొరుకుతుందా?'

'ఇన్నాళ్ళ నుండి ఎట్లా యిస్తున్నావు?' జవాను గదిమాడు.

'ఇన్నాళ్ళ నుండి ఎట్లా తింటున్నారో అట్లా యింకా తింటారా?'

'పైన మొత్తుకో.'

'యింకెవరున్నారు పైన, పైవాళ్ళే తిని పోతుంటే–దేవుడా!'

'లేకపోతే దావా చేయి.'

'చీటీలు యివ్వడంతోనే సామాను దొరికినట్టు, దావా చెయ్యగానే న్యాయం దొరుకుతుంది?'

'మరేమి పొద్దు పోగొడుతువా?'

'నా యింట్లో ఏమున్నా తెచ్చుకోండి. పైనుండి వచ్చే ఆయనకే చూపెడతాను నా యిల్లు.'

'దొంగ సేర్లు... తక్కువబాట్లు ఏమైన ఉంటే'.

'ప్రపంచములోని అబద్ధము, మోసము అంతా కోమటివాని యింట్లోనే ఉంది.'

'పంతులూ, నీ యిష్టం.' కోమటితో వాదించ లేక కోపంతో కరణంవైపు మళ్ళాడు జవాను.

'నాగయ్యా! అట్లా అనకు. యిన్ని రోజుల నుండి లేని దరిద్రం యివాళ్ళనే వచ్చిందా? ఏదో కానివ్వు. నీ యింట్లో మాత్రం ఉన్నాయా?' సణిగాడు కరణం.

'ఏమో! అట్లా అనకు. యిన్న రోజుల నుండి లేని దరిద్రం యివాళ్ళనే వచ్చిందా? ఏదో కానివ్వు. నీ యింట్లో మాత్రం ఉన్నాయా?' సణిగాడు కరణం.

'ఏమో! మనుషులకంటె పెట్టేము గాని, గుర్రాలకెక్కడ తెచ్చేది. గడ్డితినే వాటికి కూడ పెట్టే వాణ్ణి చూడగనే రుచులూరుతాయి గావాను..."

'రేపు మోటార్లు వస్తాయి– అప్పుడు?' అన్నాడు జవాను.

## అ.ఆ.ఇ

చదువు
గురుదేవోభవ అంటే రాదు.
బ్రతుకు నడకన తెల్సుకునేది
న్యాయం
కాలం చెప్పేది కాదు
కాలాతీతంగా నిలచేది.
మంచి
మాటలలో చెప్పేది కాదు
మానవత నిండి కనిపించేది.
నృత్యం
నటరాజే చెప్పక్కరలేదు
మన ఆసక్తి అవగాహనా చెపుతది.
ధర్మం
చెపితే తెలిసేది గాదు.
ఆచరణన బ్రతికి బట్టగట్టేది.
గానం
గొంతున్న వాడల్లా పాడేది గాదు
శృతిలయ తెలిసి ఆలపించేది.
భక్తి
బలప్రదర్శన కాదు
ఆత్మజ్ఞానపు మమైకతన కలిగేది.
అందం
ఒక పరిధిన ఇమిడేది గాదు
మనసు బాటన తలపోసేది.
ప్రేమ
ఒకరు చెప్పేది గాదు
మనస్సులకు మాత్రమే తెలిసేది.
కథ
ప్రతి చదవరీ రాసేది కాదు
జీవనయానాన మనుషులకు రగిలేది.

–వెలగా పార్వతి

'ఆముదం త్రాగి నడిచేవైతే మాదేముంది- అలిమినైన బలిమినైన పోస్తాము.'

'కాదు, పెట్రోలు కొనిపెట్టాలె.'

'పెట్రోలు కొని మీరే యింటికి పెట్టిపోండి' అంటూ యిదివరకు ప్రతి ఆఫీసర్ వచ్చినప్పుడు గొణిగినట్టు గొణుగుతూ సామాను యివ్వడానికి వెళ్ళిపోయాడు. సామాను రావడంతోనే 'కోడి కోడి' అంటు ఆర్భాటం చేయడం ఆరంభించాడు జవాను. అధికారులకు కోడిగుడ్డు కావలసివచ్చినా పల్లెలపై విరుచుకపడతారు. రాజుగారు వేటకు వచ్చిన, మంత్రి విహారార్థము వచ్చిన, విందులైన, వినోదాలైన అన్ని పల్లెలే భరించాలె. మళ్ళీ ఆ కోళ్ళకు, గొర్రెలకు, ఆ వెన్నకు, ఆ మీగడకు, డబ్బు ఆ వేళ కొద్దిగా ఖజానా నుండి బయట కొస్తుంది. ఎడారిలోపడ్డ నీరు యింకిపోయినట్లు, ఏ అధికారి జేబుల్లోకి ఆ ధనము జారిపోతుందో ఎవరికి తెలియదు.

కరణం యిదివరకు వంతు కోళ్ళు యిచ్చిన వాళ్ళను మతి చేసుకుంటు ఎంతకు తెమలక 'ఎవడి వంతురా?' అని మాదిగను అడిగాడు.

'సాలీలదై పోయిందండి.'

'అయితే బిచ్చగాళ్ళ వటకరా.' తల వంచుకొని పోయినాడు మాదిగ. ఊళ్ళోకి వచ్చే ప్రతి అధికారి మొదట బిచ్చగాళ్ళపై పడతాడు. మామూలుగా ఈ బిచ్చగాళ్ళు క్రిమినల్ ట్రైబ్సు అయి ఉంటారు. యిక వాళ్ళ క్రిమినల్ ట్రైబ్సు అనే లోకువతనం అధికారులకు ఎన్ని విధాలుగానో ఉపయోగపడు తుంది. ఎన్నడో పూర్వము వాళ్ళ తాతలో, ముత్తాతలో, కన్నగాళ్ళు బందిపోట్లు అయినం దుకు, చాపలు అమ్ముకొని, బావులు త్రవ్వకొని వ్యవసాయం చేసుకొని జీవించేవాళ్ళ సంతతులు గూడ క్రిమినల్ ట్రైబ్స్‌గానే ఉండిపోయినాయి. యిక ఈలాంటి కష్టజీవుల నుండి స్వలాభం కోసం క్రైమ్స్ చేసే ఉద్యోగులు మాత్రము న్యాయ మూర్తులుగా చలామణి అవుతారు.

బిచ్చగాళ్ళ కోసము పోయిన మాదిగ అంతా పనులకు పోయారంటు మరలివచ్చాడు. జవాను ముఖము ఎర్రబారింది. 'కోడి వస్తుంది కదా' అనే అతని ఎదిరిచూపు ఏర్పడని కోపంగా మారింది.

'ఏమిరా' అని చావడిలో నుండి బయటికి వచ్చాడు జవాను. మాదిగ ప్రాణం నిలువున కదిలి పోయింది. 'ఏమి! వాళ్ళు పనులకు పోతే కోళ్ళు గూడ పోయినవా వెంబడి' అంటు చెంపపై అందు కున్నాడు. మాదిగ తల తిరిగిపోయింది. పడబోయి నాడు, సవరించుకొని యింటివైపు ఉరకడం ఆరంభించాడు.

'అక్కడ నిలవబడు, చంపేస్త' అన్నడు జవాను. రాతి విగ్రహం నిలచినట్లు నిలచిపోయినాడు మాదిగ. "ఎక్కడికి పోయినారుర వాళ్ళు చెప్పు." జుట్టు అందుకున్నాడు జవాను.

'ఉన్నారండి.' మాదిగ వణక ఆరంభించాడు.

'ఉంటె లేరని ఎందుకొచ్చావు?'

తప్పైందంటు కాళ్ళు పట్టుకోపోయినాడు మాదిగ.

'కోడి తీసుకొని క్షణములో వస్తావా?'

'అయ్యా' అంటూ తల ఊపాడు మాదిగ. జుట్టు వదిలిపోయింది. పైకెగసి వస్తు ఉన్న కోపాన్ని దుఃఖాన్ని లోలోన అణచుకుంటు ఉన్మత్తుని మాదిరగ బిచ్చగాళ్ళ గుడిసెల ముందు కురికాడు.

కోళ్ళన్ని పెంటలపైన ఏరుకతింటున్నాయి. ఎవడిదైన కానియ్య అంటు గుడ్డిగ చేతికర్ర విసిరాడు. కేరుమంటు పెంటపై ఓ పుంజు కూలింది. కోళ్ళ చప్పుడు కావడంతోనె గుడిసెవద్ద కావలి ఉన్న ముదుసలి పరుగెత్తుకొని వచ్చి మాదిగ కాళ్ళపై బడిపోయింది.

'మనిషి ప్రాణముకన్న ఎక్కువనా నీ కోడి?' అంటు ముదుసలిని ఓ ప్రక్కకు తోసి మాదిగ విదిలించుకపొయ్యాడు.

వంటలు అయిపోయినాయి. తహసీలుదారు వస్తున్నాడని విని తమ కష్టసుఖాలు చెప్పుకోవ డానికి రైతులంత చావడి దగ్గర మూగి ఎదిరి చూడదొడగారు. అంతకంతకు పొద్దు పడమటికి కృంగుతుపోయింది. రైతులు తిళ్ళు తినక, పనులకుపోక, ఎప్పుడు వస్తాడో అనే ఆతురతతో అట్లాగే ఉండిపోయారు. కొందరు దొరవస్తె లేపరా అని ఆ చెట్లనీడల తల వాల్చారు. కొందరు కూర్చొని కునికిపాట్లు పడదొడిగారు. కొందరు

ఏవో ముచ్చట్లు ఆరంభించారు.

'అరేయి- ఈ జవాను అప్పుడే గుర్రుతీస్తు న్నాడు. ఒకవేళ దొరవస్తే?' ఒక రైతు అన్నాడు.

'యింకేమి వస్తాడు? వండింది తినేశాడు' అన్నాడు మరో రైతు.

'ఏమి పెడతాడు, ఒకవేళ వస్తే?'

'రాడు కాబట్టే తిన్నాడు.'

'అయితే ఒక్కడి పొట్టకోసరం యింత మందిని ఏడ్పిస్తాడా?'

'ఏమి చేస్తాము-నమ్మకము లేకున్న నమ్మాలె. ఎన్నిసార్లు యిట్లా దినాలకొద్దీ చావడి ముందు ఎండలో కునికిపాట్లు పడలేదు?'

'సరే బాగుంది- కళ్ళములో గింజలు అట్లాగె ఉన్నాయి' అంటు ఆ రైతు లేచాడు. అతని వెనుక మరో రైతు... యిది మామూలు అన్నట్లుగా మిగిలిన వాళ్ళంత లేచిపొయ్యారు.

తెల్లవారడంతోనె వంటకోసరం మళ్ళీ సన్నాహాలు ఆరంభించాడు జవాను. 'కట్టెలేవి' అంటు మాదిగపైకి ఉరికాడు. 'అదిగో' అంటూ రాత్రి జవాను తలగడవైపు వేసిన కట్టెల మోపు చూపించాడు మాదిగ. 'సర్కారీ పని అంటే ఇట్లా జరుగాలె. ఇట్లా పనిజేస్తే ఎవుడురా కొనేది. అరేయి! మీరు మామీద ఏడుస్తారు. కాని దొర వచ్చినప్పుడు కోమటి మాన్యం యివ్వటంలేదని ఎందుకేడ్వరు, తంతే ఏడుస్తారు. ఆకలైన ఏడ్వరు మీరు. ఏడ్చే పిల్లకే తల్లిపాలు దొరుకుతాయి. కోమటిని త్వరగ పట్టుకరా' అంటూ తన ధోరణి ముగించాడు. 'అయ్యా' అని తల ఊపుతూ పోయాడు మాదిగ.

పొద్దు ఎక్కుతుపోయింది. "ఎవరో పైనుండి వస్తారని నాచేత ఉత్తి దండుగ పెట్టించారు-అవే ఉంటే ఈవేళ ఆయన వచ్చి తినకపోయినాడు" అంటు సామాను యివ్వనని భీష్మించుక కూర్చు న్నాడు కోమటి.

"నిన్నరాగా ఆయన్ను ఎవరైనా ఆపారా-నాగయ్యా! బావుండదు చూడు. మాదిగ వాళ్ళంత నీపైన ఏడుస్తున్నారు. ఆ మాట ఈ మాట దొర చెవిని బడితే-" నాగయ్యతో జవాను ఈ మాట అంటూనే ఉన్నాడు, అక్కడ కూర్చున్న రైతులంత

## ప్రకాశ నానీలు

**ఆ**కాశం
కనికరించైనా
కన్నీరు కార్చదు
భూమి బీటల్ని చూసి

**కా**ళ్లు కూడా
చూడగలవు
కటిక చీకటిలో
రహదారుల్ని

**భూ**మి
రైతుల్ని ప్రేమిస్తుంది
అర్ధాంతరంగా
తనలో కలుపుకోవాలని

**ప్ర**తీ లోపాలు
ప్రతిరూపాలు
కన్పిస్తాయి
మనసు అద్దంలో

**శో**భనం గదిలో
ముస్తాబైన మల్లెమొగ్గ
తెల్లారేసరికి
వాడిపోయింది

**వా**హనాలన్నీ
ట్రాఫిక్‌లో
పరుగుపందెం పెట్టాయి
గ్రీన్‌సిగ్నల్ చూసి

**చం**ద్రుడు
మబ్బుల మాటున దాక్కొన్నాడు
కలువను
ఆట పట్టించడానికి

**వి**జయాన్ని
అందుకోవాలంటే
కాలంతో
పరుగెత్తగలగాలి

-పసుపురెడ్డి ప్రకాశరావు

'అదిగో దొర' అంటు లేచారు. దూరం నుంచి ఎత్తయిన గుర్రం నిండుగ ఉరికివస్తుంది. రైతులంత ప్రక్కలకు తొలగ నారంభించారు. కరణం రుమాలు సర్దుకొనదొడగాడు. జవాను బిళ్ళ సరిచూచుకో నారంభించాడు. ఈ సందడిలో కోమటి సామాను ఇవ్వటానికి పరుగెత్తాడు. గుర్రం నురుగులు గ్రక్కుతు గబుక్కున వచ్చి చావడి ముందు ఆగింది. 'అరేయి-ఆలీ-దొంగా! నీవురా దొరవు? దిగు ఎన్ని తంతానో చూడు' అంటు గుర్రంపై వచ్చిన సైసును నేలకీడ్చాడు జవాను.

'దొరగుర్రం ఎక్కినంతసేపు నేను దొరనే' అన్నాడు సైసు. కరణం ముఖం వెలవెలపోయింది. రుమాలు సవరించుకొన్నందుకు నొచ్చుకొని మళ్ళీ ఎప్పటివోలె ప్రక్కకునెట్టి సైసుకు భయపడ్డాననే హృదయ భారాన్ని దింపుకున్నాడు. సైసు గుర్రాన్ని మాదిగ చేతికిచ్చి "దొర రాక ముందు దుమ్ము లేకుండ తుడ్చేయి. లేకుంటే నీ దుమ్ము రాలగొడు తాడు దొర. దానా, నీళ్ళు సిద్ధంగా ఉంచావా? నాదేముంది, దొర రావడంతోనే నిన్నే ముందుకు తోస్తాను."

"అయితే ఈవాళ వస్తాడురా దొర?"

'వాళ్ళకేమిరా మోటారు ఎప్పుడంటే అప్పుడు.'

'అయితే నా పని కాస్తా...' అంటూ అప్పుడే వచ్చిన సామాను తీసుకొని వంట పనిలో మునిగి పోయినాడు. ఈరోజు కూడ ఎదిరిచూపులతో గడపవలసి వస్తుందేమో అని నిరాశతో కృంగి పోయిన రైతులకు సైసు తెచ్చిన వార్త కొంచెం ప్రాణం పోసింది.

తమ కష్టాలు బాధలు గూర్చి తాము ఎట్లా ఆతురత పడుతున్నారో పై నుండి వచ్చే అధికారి కూడా అట్లాగే ఆతురతబడి ఆ చిక్కులేవో తీరుస్తాడని వాళ్ళంతా ఆయన కోసరం ఎదిరిచూడ దొడగారు. ముఖ్యంగా ప్రజలకు పరిపాలనలోని సౌఖ్యాసౌఖ్యాలకన్న ఆఫీసు భవనాల మీద, అధికారుల వేషాల మీద, అల్మారీలలోని అట్ట బైండుల మీద ఎక్కువ నమ్మకం. తమలో లేని శక్తి, తమలో లేని న్యాయ తత్పరత, వానిలో ఉన్నాయని వాళ్ళు భ్రమపడతారు. ముఖ్యంగా మనిషిలోని అసహాయత, అజ్ఞానమే ఒకని లోకువతనానికి, మరొకని అధికారానికి దారి తీస్తుంది. దేవుడి కోసరం ఎదిరిచూచినట్లు, చూడగా, చూడగ తుదకు మోతారు, రంయ్యి మంటు వచ్చింది. మోటారు రావడంతోనే రైతులందరిని 'దూరం, దూరం' అంటు నెట్టివేశాడు జవాను, వాళ్ళ గాలి తగిలితే అధికారికి ఏదో ఉపద్రవం వచ్చినట్లు. రైతులు దూరాన కదలక, మాటలాడక వాళ్ళలో వాళ్ళు ముడుచుకొని అధికారి వాక్కు వెళ్ళితేనె పోదామన్నట్లుగా నిలబడి పొయ్యారు. అధికారి కరణాన్ని దగ్గరకు పిలిచి ఓ కాగితము అందిచ్చి సంతకము చేయమన్నాడు.

తీరికగా స్పష్టంగా, చదివితే అధికారిపైన అపనమ్మకం పడ్డట్టు, అతణ్ణి చిన్నతనం జేసినట్టు అవుతుందేమోనని భయాన వణికే చేతితో పైపై కాగితం చూచి సంతకం చేసి యిచ్చాడు. ఎంత పైపైన చదివిన, ఒక్కొక్క వాక్యం చూసిన కొద్ది అతని ముఖం ఎందుకో వివర్ణమౌతూ పోయింది. కరణం కొంచెం తేరుకున్నాడో లేదో కారు స్టార్టు అయింది. కారు స్టార్టు కావడంతోనే చేతులు కట్టుకొని నిలబడ్డ రైతులంతా తమకు వరమియ్య వచ్చిన దేవత ఎగిరిపోతున్నట్టు, ఆయనపోతే మళ్ళీ తమ కష్టాలు యింతే అన్నట్లు మోటారు వెనుక పడ్డారు. 'అయ్యా! మా గతి, మా ఖర్మం' అనే మాటలు అందరి నోటిగుండా వెళ్ళాయి కాని మోటారు ధ్వనిలో ఆయనకు వినబడలేదు. మోటారు ధూళి రేపుతు పోయింది. మోటారు పోవడంతోనె కరణం తనపైన ఏదో బరువు పడ్డట్టు ఆ బరువేదో జవాను దించుతాడన్నట్టు అతని దగ్గరికి పోయాడు.

"ఏమయ్యా! మళ్ళీ కోళ్ళు, గొర్లు కావాలని రాయించుకొని పోయినాడెందుకు, మళ్ళీ ఎవరు వస్తారు?"

'ఎవరు రావాలె... మీకు యింకా తెలియదు?'

'ఏమిటి?'

'దొరగారి బిడ్డ పెళ్ళి!'

'దొరగారి బిడ్డపెళ్ళి!'

కరణం చుట్టు మూగిన రైతులంతా తెల్లబోయి ఒక్కసారిగా ఈ మాటన్నారు.

■